# సాక్షి
## శ్రీసత్యసాయి జిల్లా

సోమవారం । 22 । మే । 2023






### వేసవిలో విజ్ఞానం

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. వీటిని విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారు. 8లో



### హార్ట్ 'ఎటాక్'

నలభై ఏళ్లలోపు వయసులోనే గుండెపోటుకు గురవుతున్న వారి సంఖ్య ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెరుగుతోంది. 8లో




జిల్లాలో ఆదివారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉక్కపోత, వడగాల్పుల తీవ్రత అధికంగానే ఉంది.

## న్యూస్‌రీల్

### నేడు స్పందన

**పుట్టపర్తి టౌన్:** పుట్టపర్తిలోని కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని పేర్కొన్నారు. అర్జీతో పాటు ఆధార్, ఫోన్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. డివిజన్, మండల, సచివాలయ స్థాయిలోనూ స్పందన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

### రేషన్ బియ్యం పట్టివేత



బియ్యం బస్తాలు ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

**ధర్మవరం అర్బన్:** అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఆ విభాగం సీఐ సాయిప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. ధర్మవరంలోని ఎర్రగుంట సర్కిల్‌లో ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఐచర్ వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్న 172 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడింది. బియ్యం బస్తాలను సీజ్ చేశారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి సీఎస్‌డీటీ లక్ష్మీదేవికి అప్పగించారు. నిందితులు రమేష్ నాయక్, బోయ నర్సింహులు, కిరణ్‌కుమార్‌రెడ్డిలపై కేసు నమోదు చేశారు.

### పాడి రైతులకు ఊరట

- అమల్లోకి వైఎస్సార్ పశుబీమా పథకం




**అనంతపురం అగ్రికల్చర్:** పాడి రైతులకు ఊరట కల్పిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు కొత్తగా 'వైఎస్సార్ పశుబీమా పథకం' అమల్లోకి తెచ్చింది. బీమా నిబంధనలు, ఇతరత్రా మార్గదర్శకాలు జారీ చేస్తూ జీఓ నంబరు 03 విడుదల చేసినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు అమలు చేస్తున్న 'వైఎస్సార్ పశునష్ట పరిహార పథకం'లో స్వల్పంగా మార్పులు చేస్తూ.. ఇందులో పాడి రైతుల వాటా కూడా చేర్చినట్లు చెబుతున్నారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకం కింద లైవ్‌స్టాక్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెస్తున్నట్లు సమాచారం. పాడి పశువు చనిపోయిన 15 రోజుల్లోపే బాధిత రైతుకు పరిహారం వర్తించేలా నిబంధనలు రూపొందించినట్లు చెబుతున్నారు. బీమా చేసిన పాడి పశువులు, గేదెలతో పాటు గొర్రెలు, మేకలకు కూడా పథకం కింద పరిహారం ఇవ్వనున్నారు. ఈ నెలలోనే ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమల్లోకి తెస్తున్నట్లు ఆ శాఖ వర్గాలు తెలిపాయి.

# దశాబ్దాల కల సాకారం

- పి.కొత్తపల్లికి రూ.1.33 కోట్లతో సీసీ రోడ్డు
- అట్టహాసంగా ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట
- గ్రామంలో పండుగ వాతావరణం

**ఓడీ చెరువు:** దశాబ్దాల కల సాకారమైంది. మారుమూల గ్రామమైన పి.కొత్తపల్లికి సీసీ రోడ్డు వచ్చింది. దీంతో ఆ గ్రామస్తులంతా పండగ చేసుకున్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఆహ్వానించి..అట్టహాసంగా సీసీరోడ్డును ప్రారంభింపజేశారు.

**మరో ఊరు కనుమరుగు కాకూడదని..**

ఎన్నో దశాబ్దాల నుంచి కనీసం రోడ్డు సదుపాయం కూడా లేకపోవడంతో కొండకమర్ల పంచాయతీ పరిధిలోని బోడిగుండ్లపల్లి గ్రామస్తులు వలస పోయారు. ఫలితంగా నేడు ఆ గ్రామమే కనుమరుగైంది. ఇలాగే మరో ఊరు కూడా కనుమరుగు కాకూడదని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో బోడిగుండ్లపల్లి మీదుగా పి.కొత్తపల్లి వరకు రెండు కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు వేయించారు. ఇందుకు రూ.1.33 కోట్లు ఖర్చు చేశారు.

**పండగ వాతావరణంలో ప్రారంభోత్సవం**

ఎన్నో దశాబ్దాల తర్వాత గ్రామానికి రోడ్డు సౌకర్యం కలగడంతో పి.కొత్తపల్లి గ్రామస్తుల్లో సంతోషం వెల్లివిరిసింది. గ్రామస్తులంతా కలసి ఆదివారం రోడ్డు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని ఆహ్వానించారు. రెండు కిలోమీటర్ల దూరం నుంచే పూలవర్షం కురిపిస్తూ, బాణసంచా పేల్చుతూ ఊరేగింపుగా గ్రామానికి పిలుచుకొచ్చారు. అనంతరం రోడ్డు శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఊరంతా కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..'బోడిగుండ్లపల్లి లాగే మా ఊరూ అవుతుందని భయపడ్డాం. కానీ ఎమ్మెల్యే చొరవతో మా కష్టాలు తీరిపోయాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు' అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచు శ్రావణి, ఉపసర్పంచు తిరుపాలమ్మ, సహకార సంఘం అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు రామలక్ష్మమ్మ, పార్టీ మండల కన్వీనర్ రాజునాయుడు, నాయకులు సుబ్బిరెడ్డి, జయపాల్‌రెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, రామచంద్ర, లక్ష్మీనారాయణరెడ్డి, జగన్నాథరెడ్డి, దుర్గాప్రసాద్ నాయక్, రమణ, సుబ్బరాయుడు, సుధాకర్, సూర్యనారాయణ, గంగాద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని ఊరేగింపుగా గ్రామానికి తీసుకెళుతున్న పి.కొత్తపల్లి గ్రామస్తులు . సీసీరోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

# గాలివాన బీభత్సం

- నేలకూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- అక్కడక్కడ ఆస్తి నష్టం

**పుట్టపర్తి టౌన్/హిందూపురం/బత్తలపల్లి:** జిల్లాలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. జిల్లా కేంద్రం పుట్టపర్తి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. కొత్తచెరువు, పెనుకొండ, బుక్కపట్నం, నల్లమాడ, ముదిగుబ్బ, హిందూపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. ప్రస్తుతం కురిసిన వర్షం వల్ల ఉక్కపోత నుంచి జనానికి ఉపశమనం లభించింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో వృద్ధులు, చిన్నారులు ఊపిరి పీల్చుకున్నారు. రాబోవు రెండు రోజులూ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

**పురంలో భారీ వర్షం**

హిందూపురం పట్టణంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. పలు ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అంబేడ్కర్ సర్కిల్‌లో రోడ్డు పక్కన పెట్టుకున్న తోపుడు బండ్లు ఈదురు గాలులకు కొట్టుకుపోయాయి. జోరు వర్షంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రైల్వే రోడ్డు, బాలాజీ సర్కిల్, మేళాపురం ప్రాంతాల్లో వర్షపు నీరు ఎక్కువగా నిల్వ ఉండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. వర్షం మొదలైనప్పటి నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకూ విద్యుత్ సరఫరా ఆగిపోయింది. నేలకొరిగిన విద్యుత్ స్తంభాల పునరుద్ధరణలో విద్యుత్ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.

- బత్తలపల్లి మండలంలో దాదాపు 40 నిమిషాలు పాటు ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన వర్షం కురిసింది. కాలనీలు, రహదారులు జలమయమయ్యాయి. జాతీయ రహదారిపై పలుచోట్ల పెద్దపెద్ద వృక్షాలు నేలకూలాయి. మండల కేంద్రంలో రేకుల షెడ్లు, పశువుల పాకలు దెబ్బతిన్నాయి. ఇళ్ల ఆవరణలోని వృక్షాలు సైతం పడిపోవడంతో జనం ఇబ్బంది పడ్డారు. హరి రైస్ మిల్లు దెబ్బతింది. రూ.6 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు యజమాని హరి తెలిపారు. గుండా కల్యాణ మండపం సమీపంలో విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. కల్యాణ మండపం పైకప్పు రేకులు గాలులకు ఎగిరిపోయాయి. లింగారెడ్డిపల్లికి వెళ్లే దారి పక్కన ఉన్న శ్రీజ పాల డెయిరీకి అపార నష్టం వాటిల్లినట్లు మేనేజింగ్ పార్టనర్ గుర్రం ప్రసాద్ తెలిపారు. ప్రధాన షట్టర్ పడిపోవడంతో ల్యాబ్, స్టోర్ మెటీరియల్, సీలింగ్ దెబ్బతిన్నాయని వాపోయారు.



పుట్టపర్తి సత్యమ్మ సర్కిల్‌లో నిలిచిన వర్షపు నీరు



హిందూపురంలో నేలకూలిన వేపచెట్టు



బత్తలపల్లి : శ్రీజ పాల డెయిరీలో దెబ్బతిన్న ల్యాబ్ సీలింగ్



బత్తలపల్లి : జాతీయ రహదారిపై పడిన చెట్టుకొమ్మ



హిందూపురంలో నేలకూలిన విద్యుత్ స్తంభం

### భీకర గాలులకు ఢీకొన్న కార్లు



ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కార్లు

**రాప్తాడు:** మండలంలోని మరూరు టోల్‌ప్లాజా దగ్గర బెంగళూరు వైపు వెళ్తున్న ఇన్నోవా కారును భీకర గాలులకు డ్రైవర్ అదుపు చేయలేకపోవడంతో డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు కార్లూ దెబ్బతిన్నాయి. తెలంగాణకు చెందిన డ్రైవర్ గోపాలకృష్ణ, ఇన్నోవా కారులో ప్రయాణిస్తున్న కర్ణాటకకు చెందిన మునిరాజ్, మంజునాథ్, హేమంత్ కుమార్, మను, గోపాల్, రత్న, గోపమ్మ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. ఎస్‌ఐ ఆంజనేయులు ఆస్పత్రికి వెళ్లి బాధితుల వివరాలు సేకరించారు.

# వారి సేవలు అమోఘం



అనాథ మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలిస్తున్న ఖిద్మత్ ట్రస్టు సభ్యులు (ఫైల్)



విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం (ఫైల్)

- ఆత్మ బంధువులుగా మారి అనాథ శవాలకు అంత్యక్రియలు
- ఖిద్మత్–ఎ–ఖల్క్ చారిటబుల్ ట్రస్ట్ సేవలపై సర్వత్రా హర్షం

**పుట్టపర్తి టౌన్:** మనసు ఉంటే ఆచారాలకు మతం అడ్డు కాదన్న భావన కలిగిన కొందరు ముస్లిం యువకులు ఒక్కటయ్యారు. పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో అనాథ శవాలకు వారు ఆత్మబంధువులయ్యారు. తమ సొంత ఖర్చుతో మతాచారాలను గౌరవిస్తూ అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కోవిడ్‌తో మృతిచెందిన వారి అంత్యక్రియలకు అయిన వారు సైతం ముందుకు రాని సమయంలో ఆ బాధ్యతను ముస్లిం యువకులు తీసుకుని ఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్ ట్రస్ ఇప్పటికీ వివిధ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు.

**24 గంటల్లోపు సాయం**

కరోనా బారిన పడి మరణించిన వారి శరీరాలను తాకేందుకు కుటుంబ సభ్యులు సైతం ముందుకు రాని ఘటనలు పుట్టపర్తికి చెందిన షామీర్‌బాషా, షెక్షావలి, చాంద్, షాకీర్, బాబావలి, అలీని కదిలించాయి. ఓ సాయంత్రం పూట ఆరుగురూ కూర్చొని తేనీరు సేవిస్తూ అప్పటి పరిస్థితులపై చర్చించారు. మానవత్వం మంటకలవరాదని, తామే ఏదో ఒకటి చేయాలని భావించారు. అనుకున్నదే ఆలస్యం వెంటనే ఖిద్మత్–ఎ.ఖల్క్ పేరుతో చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. అనంతరం బాధితుల నుంచి నయా పైసా ఆశించకుండా తమ సొంత ఖర్చుతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. సాయం అడిగిన 24 గంటల్లోపే బాధితులకు అండగా నిలుస్తున్నారు. పుట్టపర్తిలో ప్రారంభమైన వీరి సేవలు ప్రస్తుతం ఇతర నియోజకవర్గాలకూ విస్తరించారు. ఆరుగురితో ప్రారంభమైన ప్రస్థానం నేడు పది మందికి చేరుకుంది.

### కులమతాలకు అతీతంగా..



మానవత్వం మంట కలవరాదనే సదుద్దేశంతోనే ట్రస్ట్ ఏర్పాటు చేశాం. మా సేవలన్నీ పూర్తి ఉచితం. ఏ ఒక్కరి నుంచి డబ్బు ఆశించడం లేదు. భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా సేవలు విస్తరించబోతున్నాం.

– షామీర్‌బాషా, ఖిద్మత్ ట్రస్టు సభ్యుడు

### సంతృప్తిగా ఉంది



కరోనాతో మృతి చెందిన వారి మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం ఎంతో సంతృప్తిగా ఉంది. దేశవిదేశాల నుంచి వచ్చిన భక్తులు, స్థానికులు మృతి చెందినప్పుడు వారి మతాచారాలకు అనుగుణంగా అంత్యక్రియలు నిర్వహించాం. బాధిత కుటుంబాలు, పట్టణ ప్రజలు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు.

– షెక్షావలి, ఖిద్మత్ ట్రస్టు సభ్యుడు

### జీవితానికి సార్థకత ఉండేలా



ఎలా బతికామని కాకుండా సమాజానికి ఏం చేశామనేది ముఖ్యమన్న దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మాటలు ఇప్పటికీ మాకు గుర్తున్నాయి. ఆ మాటలే మాకు ప్రేరణనిచ్చాయి. దీంతో మా జీవితాలకు సార్థకత చేకూరేలా నిస్వార్థంగా సేవలు అందిస్తున్నాం.

– చాంద్, ఖిద్మత్ ట్రస్టు సభ్యుడు

### ఖిద్మత్ ట్రస్ట్ సేవలు ఇలా..

- రంజాన్ మాసంలో దాతల సహకారంతో నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు.
- కరోనా కష్ట కాలంలో 40 రోజుల పాటు నిత్యం 200 మందికి భోజన వసతి కల్పించారు.
- కరోనాతో మృతిచెందిన 70 మందికి ఆత్మబంధువులై.. వారి మతాచారాలకు అనుగుణంగా అంత్యక్రియలు నిర్వహించారు.
- నిరుపేద విద్యార్థులకు పాఠ్యసామగ్రిని వితరణ చేస్తున్నారు.
- రోడ్డు పక్కన అనాథలుగా జీవిస్తున్న వారికి దుప్పట్లు, నిత్యావసర సరుకులు అందజేస్తున్నారు.
- మతి స్థిమితం లేక రోడ్డుపై తిరుగుతున్న వారికి సపర్యలు చేస్తుంటారు.
- సత్యసాయి సేవలో ఇక్కడే స్థిరపడి వయోభారంతోనో, అనారోగ్యంతోనో మృతి చెందిన వారి మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు.
- ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ మృతి చెందిన వారి దేహాలను సొంత రాష్ట్రాలకు తరలించే ఆర్థిక స్తోమత లేని వారికి అండగా నిలుస్తున్నారు. వారి అభ్యర్థన మేరకు అంత్యక్రియలు చేపడుతున్నారు.
- దాత మారుతీ ప్రసాద్ సహకారంతో మృతదేహాలను శ్మశాన వాటికకు తరలించేందుకు అనువైన వైకుంఠ రథాన్ని సిద్ధం చేసి, అన్ని మతాల వారికి అందుబాటులోకి తీసుకువచ్చారు.
- ఆపద సమయంలో అవసరమైన రక్తాన్ని అందించేందుకు వీలుగా వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి యువతలో చైతన్యం తీసుకువస్తున్నారు.

# సూక్ష్మ సాగులో దూకుడు

- రెండో స్థానంలో శ్రీసత్యసాయి జిల్లా
- పది వేల హెక్టార్లు లక్ష్యం
- వేగవంతంగా రిజిస్ట్రేషన్లు, పరిశీలన



స్ప్రింక్లర్ల ద్వారా వేరుశనగ పంటకు నీరు పెడుతున్న దృశ్యం

**సాక్షి, పుట్టపర్తి:** సూక్ష్మ సేద్యాన్ని (మైక్రో ఇరిగేషన్) ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. డ్రిప్, స్ప్రింక్లర్లపై భారీగా రాయితీలు ఇస్తోంది. ఫలితంగా జిల్లా రైతులు పెద్దఎత్తున సద్వినియోగం చేసుకుంటున్నారు. 2023 – 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సూక్ష్మ సేద్యం లక్ష్యాలు, రైతుల రిజిస్ట్రేషన్ విషయంలో శ్రీసత్యసాయి జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో కొనసాగుతోంది. అనంతపురం జిల్లా మొదటిస్థానంలో ఉంది.

**10 వేల హెక్టార్లు లక్ష్యం**

జిల్లాలో చాలామంది రైతులు ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. పండ్లు, కూరగాయల తోటలకు డ్రిప్ తప్పనిసరిగా వినియోగిస్తున్నారు. వేరుశనగ వంటి వాటికి స్ప్రింక్లర్లు వాడుతున్నారు. దీనివల్ల నీటి ఆదాతో పాటు పంట దిగుబడి కూడా బాగుంటోంది. రైతుల అవసరాలు, ఆసక్తికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మసేద్యపు పరికరాలను మంజూరు చేస్తోంది. 2022 – 23 లక్ష్యాలను దిగ్విజయంగా పూర్తి చేసిన ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఏపీఎంఐపీ) అధికారులు..ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ అదే దూకుడు కనబరుస్తున్నారు. ఈసారి జిల్లాలోని పది వేల హెక్టార్లలో సూక్ష్మ సేద్యపు పరికరాలు అమర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. కానీ ఇప్పటికే ఏకంగా 30,394 హెక్టార్లకు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అర్హుల గుర్తింపు ప్రక్రియను అధికారులు వేగవంతంగా చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 4,869 హెక్టార్లకు సంబంధించి ప్రాథమిక పరిశీలన పూర్తి చేశారు.

**అధిక లక్ష్యం 'అనంత'కే..**

2023 – 24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష హెక్టార్లలో సూక్ష్మ సేద్యం అమలు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఇందులో అత్యధికంగా అనంతపురం జిల్లాకు 12,500 హెక్టార్లు, ఆ తర్వాత శ్రీసత్యసాయి జిల్లాకు పది వేల హెక్టార్లు కేటాయించింది.

**రాయితీలు ఇలా..**

బిందు సేద్యం(డ్రిప్)లో తొలి ఐదు ఎకరాల వరకు 90 శాతం, ఐదు నుంచి పది ఎకరాల వరకు 70 శాతం రాయితీ ఇస్తున్నారు. తుంపర పరికరాల (స్ప్రింక్లర్లు)కు ఐదు ఎకరాల వరకు 55 శాతం, ఐదు నుంచి 12.5 ఎకరాల వరకు 45 శాతం రాయితీ వర్తిస్తోంది.

### క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను గుర్తిస్తున్నాం



సూక్ష్మ సేద్యం గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం ఇస్తోన్న రాయితీల గురించి వివరిస్తున్నాం. ఫలితంగా చాలా మంది ముందుకు వస్తున్నారు. రిజిస్ట్రేషన్లు పూర్తయిన వారి పొలాలను పరిశీలించి అర్హులను గుర్తిస్తున్నాం. అర్హులందరూ సకాలంలో నాన్ సబ్సిడీ మొత్తం చెల్లిస్తే పరికరాలు త్వరగా అందుతాయి.

– సుదర్శన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు మేనేజర్

## క్లుప్తంగా

### బాలుడి దుర్మరణం


మృతుడు ఇంతియాజ్

తలుపుల: ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ బాలుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన మేరకు... కదిరిలోని అడపాల వీధికి చెందిన చాంద్‌బాషా కుమారుడు ఇంతియాజ్ (15) ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై తలుపులలోని బంధువుల ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యంలో బత్రేపల్లి జలపాతం సమీపంలోకి చేరుకోగానే పులివెందుల నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో రాంగ్ రూట్‌లో దూసుకెళ్లి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ఘటనలో బాలుడు తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతూ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న తలుపుల ఎస్‌ఐ మగ్బూల్‌బాషా అక్కడకు చేరుకుని పరిశీలించారు. ఘటనపై మృతుడి అన్న సాదిక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

### రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

హిందూపురం: స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే ఎస్‌ఐ.బాలాజీ నాయక్ తెలిపిన మేరకు.. మృతుడికి 35 సంవత్సరాలలోపు వయస్సుంటుంది. బిహారీ వలస కార్మికుడిగా అనుమానాలు వ్యక్తమయ్యాయి. రైలు ఢీకొనడంతో ఆనవాళ్లు చిక్కనంతగా మృతదేహం నుజ్జునుజ్జైంది. సంబంధీకులు ఎవరైనా ఉంటే హిందూపురం రైల్వే పోలీసులను సంప్రదించవచ్చు.

### వివాహిత బలవన్మరణం


కళ్యాణి (ఫైల్)

పరిగి: మూర్ఛ వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... రొద్దం మండలం గోనిమేకలపల్లికి చెందిన కిష్టప్ప కుమార్తె కళ్యాణి (34)కి పరిగి మండలం శ్రీరంగరాజుపల్లికి చెందిన ఉప్పర గోపాల్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులున్నారు. కొంతకాలంగా మూర్ఛవ్యాధితో బాధపడుతున్న ఆమెకు కుటుంబసభ్యులు పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించారు. అయినా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి పెంచుకున్న ఆమె శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని, ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న ఎస్‌ఐ నరేంద్ర ఆదివారం ఉదయం అక్కడకు చేరుకుని పరిశీలించి, మృతికి గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం మృతురాలి తండ్రి కిష్టప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# వేసవిలో విజ్ఞానం

- గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని శిక్షణ శిబిరాలపై విద్యార్థుల మక్కువ

హిందూపురం టౌన్/పుట్టపర్తి టౌన్: వేసవి సెలవులు వచ్చాయంటే చాలు ఒకప్పుడు బంధువుల ఇళ్లకో.. విహారయాత్రలకో వెళ్లేవారు. కానీ రోజులు మారాయి. పోటీ ప్రపంచంలో పిల్లలు రాణించాలనే లక్ష్యంతో వారిని ఆటపాటలకు దూరం చేశారు. ఈ పరిస్థితి భవిష్యత్తులో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం దెబ్బతినేలా చేస్తోందని గుర్తించేలోపు ఎన్నో అనర్థాలను చవిచూడాల్సి వస్తోంది. ఈ విషమ పరిస్థితి నుంచి గట్టెక్కేలా విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానం అందేలా జగన్ సర్కార్ పటిష్ట చర్యలు చేపట్టింది. గ్రంథాలయాలు వేదికగా వేసవి విజ్ఞాన శిబిరాల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు సందడిగా సాగుతున్నాయి. కొత్త అంశాలను నేర్చుకునేందుకు పిల్లలు పోటీ పడుతుండడంతో నిష్ణాతులను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పిస్తున్నారు. ఈ విషయంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఖర్చుకు వెనుకాడడం లేదు.


చిత్రలేఖనంలో నిమగ్నమైన విద్యార్థులు

**గ్రంథాలయాలలో విజ్ఞానం**

పుస్తక పఠనానికి దూరమవుతున్న వారికి విలువలు తెలియజేసేలా వేసవి విజ్ఞాన శిబిరాలు ఉపయోగపడుతున్నాయి. పుస్తక పఠనం, ఇంగ్లిషు భాషపై పట్టు సాధించేలా శిక్షణ, పుస్తకాలు చదివిన తర్వాత వాటిని సమీక్షించడం, చిత్రలేఖనం, నృత్యం, కథలు చెప్పడం, వినడం, పాటలు పాడడం, రోజూ దినపత్రికలు చదివి వర్తమాన విషయాలపై అవగాహన పెంచుకోవడం వంటి విషయాల్లో శిక్షణ ఇస్తున్నారు. పుస్తక పఠనానికే కాకుండా విద్యార్థులకు ఆసక్తి ఉన్న క్రీడల్లోనూ శిక్షణ ఇప్పించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్‌ఎం ఉమామోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. శాప్, డీఎస్‌ఏ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కోచ్‌లను ఏర్పాటు చేసి ఫుట్‌బాల్, హ్యాండ్ బాల్, వాలీబాల్, క్రికెట్, హాకీ, కబడ్డీ, కరాటే, బాక్సింగ్, జూడో, బాల్ బ్యాడ్మింటన్, ఖోఖో, రైఫిల్ షూటింగ్, టేబుల్ టెన్నిస్, సాఫ్ట్ బాల్ తదితర క్రీడలతోపాటు ఆత్మరక్షణ విద్యలోనూ శిక్షణ ఇప్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 50 వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తుండగా ప్రతి రోజూ 960 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.


కరాటే సాధనలో చిన్నారులు

### ఇంగ్లిష్‌ను మెరుగుపరుచుకుంటున్నా



ముదిరెడ్డిపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 9వ తరగతి చదువుతున్నా. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరానికి రోజూ హాజరవుతున్నా. గతంతో పోల్చుకుంటే నా ఇంగ్లిష్ భాషా పరిజ్ఞానం కాస్త మెరుగుపడింది. దీంతో పాటు బొమ్మలూ చక్కగా వేయగలుగుతున్నాను.

– బి.గగన, 9వ తరగతి విద్యార్థి, హిందూపురం

### ఫుట్‌బాల్ నేర్చుకున్నాం



మాకు ఫుట్‌బాల్ ఆడడమంటే చాలా ఇష్టం. దీంతో గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఎంజీఎం క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ కోచింగ్ క్యాంప్‌లో చేరాం. ఆట ఎలా ఆడాలో కోచ్‌లు చక్కగా నేర్పిస్తున్నారు. వేసవి సెలవులను వృథా చేయకుండా మాకు ఇష్టమైన ఆటను నేర్చుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.

– బి.యామిని, 9వ తరగతి – ఎన్.హాసిని, 7వ తరగతి విద్యార్థినులు, హిందూపురం

### శిక్షణలో 2వేల మంది



వేసవి సెలవులను విద్యార్థులు వృథా చేయకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 80 శాఖా గ్రంథాలయాల్లో 2 వేల మందికిపైగా విద్యార్థులు వివిధ అంశాల్లో శిక్షణ పొందుతున్నారు. స్పోకెన్ ఇంగ్లిష్, చిత్రలేఖనం, పుస్తక పఠనం, కథలు, దినపత్రికలు చదవడం, ప్రశాంతతకు యోగా, ఆత్మరక్షణకు కరాటే, ఉల్లాసానికి డ్యాన్స్ తదితర అంశాల్లో నిష్ణాతులైన వారి ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నాం.

– ఎల్.ఎం.ఉమాదేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్

### ఎంతో ఉపయోగం



గ్రంథాలయంలో నిర్వహిస్తున్న విజ్ఞాన శిబిరాలు ఈ వేసవిలో మాకు ఎంతో ఉపయోగంగా మారాయి. ఎండకు బయటకు తిరగకుండా నీడపట్టునే ఆటపాటలు, పుస్తక పఠనంతో సేదతీరుతున్నాం. చదవడం, రాయడం, చిత్రలేఖనంపై ఆసక్తి పెరిగింది. ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నాను.

– ఐశ్వర్య, 8వతరగతి విద్యార్థి, పుట్టపర్తి

### కల్లూరు సుబ్బారావు పురస్కారాలకు ముగ్గురి ఎంపిక

అనంతపురం కల్చరల్: జిల్లా కేంద్రంలోని లలితకళా పరిషత్ (ఎల్కేపీ) ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అందించే కల్లూరు సుబ్బారావు అవార్డులకు ఈ ఏడాది వేర్వేరు ప్రాంతాలకు చెందిన కళాకారులు, సాహితీవేత్తలను ఎంపిక చేశారు. వివరాలను ఆదివారం లలితకళాపరిషత్తు అధ్యక్షుడు గాజుల వెంకటసుబ్బయ్య, కార్యదర్శి పద్మజ వెల్లడించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, రాయలసీమకే తలమానికంగా నిలిచిన మహనీయుడు కల్లూరు సుబ్బారావు పేరిట ఇచ్చే అవార్డులను ఈ ఏడాది జిల్లాకే పరిమితం చేయకుండా రాయలసీమ పరిధికి విస్తరించినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో అనంతకు చెందిన చిత్రకారుడు, కవి ఆర్‌వీ ప్రసాద్‌తో పాటు అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన ప్రముఖ సాహితీవేత్త టీఎస్‌ఏ కృష్ణమూర్తి, శ్రీసత్యసాయి జిల్లా హిందూపురానికి చెందిన ప్రసిద్ధ బాల సాహిత్య రచయిత కల్లూరు రాఘవేంద్రరావును అవార్డులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి ఈ నెల 25న పురస్కార ప్రదానోత్సవంలో ఘనంగా సన్మానించి, అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

### పేద బ్రాహ్మణ విద్యార్థినులకు ఉచిత విద్య, వసతి

అనంతపురం కల్చరల్: ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో నిరుపేద బ్రాహ్మణ బాలికల ఉన్నత విద్యకు గ్లోబల్ బ్రాహ్మిణ్ వెల్ఫేర్ అసోసియేషన్ భరోసానిస్తోంది. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గిరిప్రసాద్ శర్మ ఆదివారం తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన బాలికలకు ఇంటర్నెట్ సదుపాయం, రీడింగ్ రూమ్, నాణ్యమైన భోజనంతో పాటు వసతిని ఉచితంగా కల్పిస్తామన్నారు. ఆధ్యాత్మిక చింతన, సంప్రదాయాల పట్ల శ్రద్ధ కలిగిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు 97016 09689లో సంప్రదించాలని కోరారు.

### డాక్టర్ లక్ష్మీకాంతమ్మపై చర్యలకు రంగం సిద్ధం

- నేడు కలెక్టర్ గౌతమికి విచారణ నివేదిక

అనంతపురం క్రైం: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మీకాంతమ్మపై చర్యలకు రంగం సిద్ధమైంది. ధర్మవరం మండలం చిగిచెర్లకు చెందిన గర్భిణి కవిత(25)కు అబార్షన్ చేసి, మృతికి కారకురాలైందంటూ ఆమె కుటుంబసభ్యులు ఇచ్చిన స్టేట్‌మెంట్, అనుమతుల్లేకుండా ప్రైవేట్ క్లినిక్ నిర్వహణతో పాటు చట్టవిరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేపట్టడం తదితర అంశాలపై న్యాయపరమైన చిక్కులను ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది. అనంతరం తుది నివేదికను సిద్ధం చేశారు. ఈ నివేదికను సోమవారం ఉదయం కలెక్టర్ గౌతమికి అందజేయనున్నారు.

### వ్యక్తి బలవన్మరణం

బత్తలపల్లి: జీవితంపై విరక్తితో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు.. బత్తలపల్లి మండలం డి.చెర్లోపల్లికి చెందిన బెస్త చిన్న ఆదినారాయణ (45) ఆదివారం ఉదయం కట్టకిందపల్లి చెరువు వద్ద నుంచి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి జీవితంపై విరక్తితో చనిపోవాలనుకుని తాను ఊజీ మాత్రలు మింగినట్లు తెలిపాడు. దీంతో ఆగమేఘాలపై భార్య యశోదమ్మ, కుమారుడు నరేష్ అక్కడకు చేరుకున్నారు. అప్పటికే అపస్మారక స్థితికి చేరుకున్న నారాయణను వెంటనే బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సకు స్పందించక ఆయన మృతి చెందాడు. కాగా, మృతుడు ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని వచ్చినట్లు సమాచారం. బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, నారాయణ మృతికి కారణాలపై అన్వేషిస్తున్నారు.

### వ్యవసాయ మోటార్ల దొంగల అరెస్ట్

గార్లదిన్నె: రైతుల పొలాల్లోని బోరుబావుల్లో ఉన్న సబ్‌మెర్సిబుల్ మోటార్లను అపహరించుకెళ్లే ఇద్దరిని గార్లదిన్నె పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను ఎస్‌ఐ సాగర్ వెల్లడించారు. ఇటీవల గార్లదిన్నె మండలం యర్రగుంట్ల, కల్లూరు గ్రామాల్లో వ్యవసాయ మోటార్లను అపహరించుకెళ్లినట్లుగా బాధిత రైతులు ఫిర్యాదు చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఆదివారం ఉదయం 44వ జాతీయ రహదారిపై హెచ్‌పీ పెట్రోల్ బంక్ వెనుక కల్లూరుకు చెందిన పసల ఓబులనాయుడు, సంజీవపురం నివాసి శంకర సాయికుమార్ అనుమానాస్పదంగా తచ్చాడుతుండడంతో అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. దీంతో వ్యవసాయ మోటార్ల దొంగతనం వెలుగులోకి వచ్చింది. నిందితుల నుంచి ఒకటి మోనో బ్లాక్ మోటార్, మరొక సబ్‌మెర్సిబుల్ మోటార్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

### ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ముదిగుబ్బ: మండలంలోని దొరిగిల్లు సమీపంలో బ్రిడ్జి వద్ద ఆదివారం ప్రమాదవశాత్తు పెద్దయ్య (30) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... యల్లనూరుకు చెందిన పెద్దయ్య ముదిగుబ్బ మండలం కొడవండ్లపల్లికి చెందిన పావనిని పెళ్లి చేసుకున్నాడు. అక్కడే కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పావని ప్రస్తుతం గర్భవతి. సొంత ఊరికి వెళ్లి వస్తానని ఆదివారం ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. మార్గమధ్యంలోని దొరిగిల్లు బ్రిడ్జిపై సేద తీరేందుకు కూర్చొన్న అతను అదుపు తప్పి కిందపడ్డాడు. ఘటనలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయాన్ని అటుగా వెళ్తున్న గమనించి సమాచారం అందించడంతో పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

### వివాహిత అదృశ్యం


లత

అమరాపురం: మండలంలోని బంగారుపాలెం గ్రామానికి చెందిన నాగరాజు భార్య కేటీ లత కనిపించడం లేదు. ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పది రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన ఆమె ఇప్పటి వరకూ తిరిగి రాలేదు. బంధువులు, చుట్టు పక్కల గ్రామాల్లో స్నేహితులను విచారించినా ప్రయోజనం లేక పోవడంతో తన భార్య తప్పిపోయిందంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా, తన భార్య అదృశ్యం వెనుక గుడిబండ మండలం పీఎస్ పల్లి గ్రామానికి చెందిన సిద్దలింగప్ప బాధితుడు అనుమానం వ్యక్తం చేశాడు. ఘటనపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## యాంత్రిక జీవనంతోనే దుష్పరిణామాలు

- కృత్రిమ గర్భధారణ స్పెషలిస్టు డాక్టర్ మహేష్ కొరగాల్

అనంతపురం క్రైం: ఆహారపు అలవాట్లు, జీవనశైలి మారడం వల్ల ప్రతి ఒక్కరూ యంత్రాలపై ఆధారపడ్డారని, దీంతో దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తోందని నోవా ఐవీఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ డైరెక్టర్, కృత్రిమ గర్భధారణ స్పెషలిస్టు డాక్టర్ మహేష్ కొరగాల్ అన్నారు. నగరంలోని గైనకాలజిస్టులు డాక్టర్ అరుణ, డాక్టర్ కృష్ణశశి తదితరుల ఆధ్వర్యంలో కృత్రిమ గర్భధారణపై నగరంలోని ఓ ప్రముఖ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ఇతర జబ్బులతో పాటు సంతానలేమి సమస్య కూడా తీవ్రంగా మారిందన్నారు. దీనికంతటకూ యాంత్రిక జీవనమే కారణమన్నారు. వైద్య రంగంలో వచ్చిన అత్యాధునిక పద్ధతులతో సంతాన సాఫల్యత వీలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. టెస్ట్‌ట్యూబ్ బేబీ, ఐఈఎస్‌ఐ, నూతన పరికరాలు, అండాశయం నుంచి అండాల సేకరణ, వాటి ఫలదీకరణ, ఫలదీకరణ చెందిన అండాలను గర్భసంచిలో ప్రవేశపెట్టడం, తదితర వివరాలను ఆయన వివరించారు. గర్భసంచి మార్పిడి, రోబొటిక్ యంత్రాల సత్ఫలితాలు, సరోగసి వల్ల ఎదురయ్యే న్యాయపరమైన చిక్కులు, నూతన ఏఆర్టీ బిల్లు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విశ్రాంత సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ కృష్ణశశి మాట్లాడుతూ... నిరంతర వైద్య విద్య ద్వారా నూతన ఆవిష్కరణలకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ తరహా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ జీజీహెచ్ గైనిక్ హెచ్‌ఓడీ డాక్టర్ సంధ్య, గైనకాలజిస్టులు డాక్టర్ రేణుక, డాక్టర్ నిస్సీవినూత్న, డాక్టర్ సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.


సీఎంఈ కార్యక్రమానికి హాజరైన గైనకాలజిస్టులతో డాక్టర్ మహేష్ కొరగాల్, డాక్టర్ కృష్ణశశి

### భర్త రెండో పెళ్లి... అడ్డుకున్న మొదటి భార్య

గుత్తి: భర్త రెండో పెళ్లిని మొదటి భార్య అడ్డుకున్న ఘటన గుత్తిలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు.. హైదరాబాద్‌కు చెందిన సుభాష్‌కు గుత్తికి చెందిన ఓ యువతితో పెళ్లి నిశ్చయమైంది. ఆదివారం గుత్తిలో పెళ్లికి అన్ని ఏర్పాట్లు చేశారు. అరగంటలో పెళ్లి తంతు ముగుస్తుందనుకుంటుండగా మొదటి భార్య శిరీష అక్కడకు చేరుకుంది. 2020లో తమకు వివాహమైందంటూ తగిన ఆధారాలు చూపడంతో చివరి క్షణంలో పెళ్లి తంతు కాస్త ఆగిపోయింది. ఘటనకు సంబంధించి బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

### టీ తాగుతూ కుప్పకూలి వ్యక్తి మృతి

గుత్తి: స్థానిక బస్టాండ్ ఆవరణలోని ఓ హోటల్‌లో టీ తాగుతూ ఓ వ్యక్తి మృతిచెందాడు. మృతుడిని పెద్దవడుగూరు మండలం జి.వెంకటాంపల్లి నివాసి రామిరెడ్డి (61)గా గుర్తించారు. వ్యక్తిగత పనిపై ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై గుత్తికి వచ్చిన ఆయన మధ్యాహ్నం 2.30 గంటలకు బస్టాండ్ ఆవరణలోని హోటల్‌లో టీ తాగుతూ ఉన్నఫళంగా కుప్పకూలాడు. స్థానికులు వెంటనే ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతిచెందినట్లు నిర్ధారించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


# సాక్షి క్లాసిఫైడ్స్

**EDUCATION**

**B.TECH-ADMISSIONS**
- AP EAPCET లో క్వాలిఫై కాకపోయినా లేదా రాయకపోయినా కాలేజ్ ఫీజు లేదు. B.Tech. చదివే అవకాశం కలదు. సంప్ర: జి.మురళీ, 9030661651, ATP. [A-745408]

**PARAMEDICAL**
- B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1427]

**DISTANCE EDUCATION**
- AU, ANU & SVU అడ్మిషన్స్ జరుగుతున్నవి. B.A, B.Com, B.S.c (TM/EM) (All Groups), MA, M.Com, M.Sc (All Subjects) M.B.A, M.S.W, B.L.sc, M.L.I.sc & (Regular B.E.d Seats). డా.బి.మధుసూదన : 83282 79245 [V-6607]

**ADMISSIONS**
- R.R. క్రిస్టియన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, కర్నూలు నందు B.Sc(N), PB BSC (N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి, కర్నూలు. (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ కొరకు మేనేజ్‌మెంట్ కోట సీట్లు కొరకు సంప్ర: 94402 89937 [L-799257]

**REAL ESTATE**

**స్థలం అమ్మబడును**
- అనంతపురము టౌన్, విద్యుత్ నగర్, మెయిన్ రోడ్డుకు అతి సమీపంలో 33'X66' కొలతలు గల 5 సెంట్లు స్థలం అమ్మబడును. సెల్ : 9000223306. [A-745419]

**FLAT FOR SALE**
- అనంతపురం టౌన్ వెంకటేశ్వర నగర్ హౌసింగ్ బోర్డ్ నందు న్యూ 2 BHK, 1260 Sft. N/E ఫేసింగ్ ఫ్లాట్స్ అన్ని వసతులతో లిఫ్ట్ సౌకర్యంతో అమ్మకానికి కలవు. ఫోన్ : 86399 74541 [V-5695]

**SERVICES**

**ఇన్వెస్టర్ కావలెను**
- వ్యాపార నిమిత్తం (బిజినెస్) డెవలప్ చేయడానికి ఆర్థికస్తోమత కల్గిన పెట్టుబడి పెట్టగల Investors కావలెను. మంచి ప్రాఫిట్స్ ఇవ్వబడును. సంప్ర : 94907 05132 [V-6613]

**BUSINESS OFFER**
- ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034424384. [H-797632]

**ELECTRIC BIKE**
- TVS IQUBE Booking Started, only @ 5,000 Rs. # PMKR TVS, Beside Kranthi Hospital, ATP. Ph: 9391002523, 8548929555. [A-745416]

**PILES CARE**
- PILES CARE LOTION అన్ని రకములైన పైల్స్, ఫిషర్, ఫిస్టులా, గుదస్థానంలో మంట, నొప్పి, దురద మొ॥నవి. ఎటువంటి పత్యము లేదు. GMP & GST సర్టిఫైడు. సెల్ : 8886099962, ATP. [A-281]

**WANTED**
- Need Part time employees to work in Internet Center in Prashanthigram. Whatsapp: 9502347966 [A-794]
- అనంతపురం లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్: 8143773947. [A-745424]
- హైదరాబాద్, బెంగుళూరు నందు వర్క్ చేయుటకు HDFC బ్యాంక్, టెలికాలర్స్, ఆటోడ్రైవర్స్ కావలెను. Q. SSC, ఇంటర్, డిగ్రీ. సెల్: 9177110283, ఇది కన్సల్టెన్సీ కాదు. [A-745426]
- ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786332]
- Opportunity for Female Managers with good pay in Naturals Salon, Sai Nagar, Anantapuram. Contact : 8096000222. [C-784746]
- ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మా సంస్థను మీజిల్లాలోఅభివృద్ధి చేయగలిగేవారు కావలెను. Mega Group Man Power & Security. Conact: 70326 10569, 70931 25169. [NA-5620]
- ప్రముఖ బ్యాంకు నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి. 90009 61908. [NA-10558]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221302]
- బ్యాంక్స్‌లో పర్మినెంట్‌గా (Office work) ఖాళీలు : 210 Q: 10th-డిగ్రీ, కం॥ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, క్యాషియర్స్, PO's జీ॥ 24000/- Ph:7816010774 [H-781427]
- Wanted Teachers: Looking for experienced & qualified teachers for High School (6th & 7th) Science & Social. Send your resume through WhatsApp 9440585487. Lakshmi Synergy School, Ananthapur. [A-782]
- ప్రముఖ బ్రాండెడ్ ఫర్నీచర్ షోరూం నందు జాబ్ చేయుటకు మేనేజర్స్ / అకౌంటెంట్స్ / ఫర్నీచర్ ఫిట్టర్స్ / డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఇంటర్వ్యూ తేది : 24-05-2023 @ 11-30 AM - 4 PM. అడ్రస్ : రాయల్ ఓక్ ఫర్నీచర్స్, వేణుగోపాల్ నగర్, ATP. [A-745422]
- ఉద్యోగ అవకాశాలు: కిసాన్ సభ ప్రాజెక్ట్ (మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ & CSIR) ఉద్యోగం : పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, జీతం : 20 వేలు నుండి 23 వేలు. అర్హత : 10 / ఇంటర్ / డిగ్రీ. వయస్సు : 18-40 సం॥లు. రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఉద్యోగాలు కలవు. ఇంటర్వ్యూ తేదీలు : మే 22, 23, 24. Contact: 8179578945, 7995936588. [A-745418]
- Wanted for SSJ Group, Sales Officers and ISR's for Anantapur District at all Mandal HQ. Preference given to Candidates with minimum experience in FMCG sales. Salary offered best in the Insdustry. Interested may contact : 9553777709, 9392647764, 7842420486. [A-798]

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# హార్ట్ ఎటాక్



సత్యసాయి జిల్లా పెనుకొండకు చెందిన సందీప్ అనే యువకుడు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు సరిగ్గా 34 ఏళ్లు. ఈ ఏడాది ఫిబ్రవరిలో గుండెపోటుతో మృతిచెందారు. పెళ్లయి ఐదేళ్లే అయింది. మూడేళ్ల కుమారుడు కూడా ఉన్నాడు. దీంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలానికి చెందిన ఓ యువకుడికి నిండా నలభై కూడా నిండకముందే గుండెపోటుతో కుప్పలికూలిపోయారు. గంటలోపే అనంత సర్వజనాస్పత్రికి తీసుకొచ్చినా ఫలితం లేకుండా పోయింది.

- నలభై ఏళ్లలోపు వయసులోనే గుండెపోటు
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో భారీగా నమోదవుతున్న కేసులు
- వ్యాయామాన్ని మరచిపోవడంతో మరింత ముప్పు
- జీవనశైలి మార్చుకోవాలంటున్న వైద్యులు

సాక్షి ప్రతినిధి, అనంతపురం: గుండెపోటు... ఒకప్పుడు అరవై ఏళ్లు దాటిన వారికే అది కూడా తక్కువగా వచ్చేది. అయితే ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికీ హార్ట్ ఎటాక్ వస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాజాగా చోటు చేసుకుంటున్న గుండెపోటు మృతుల్లో మెజారిటీ 40 ఏళ్లలోపు యువతీ యువకులే ఉన్నారు. మితిమీరిన ఒత్తిడి, వ్యాయామంపై కనీస అవగాహన లేకపోవడం, కొవ్వులు, నూనెలతో కూడిన తిండి వెరసి గుండెపోటును కొని తెచ్చుకుంటున్నారని వైద్యులు చెబుతున్నారు.

**ఎక్కువ ఖర్చు గుండెపోటుకే...**

ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద ఖర్చు చేస్తున్న సొమ్ములో మెజారిటీ సొమ్ము గుండెపోటు చికిత్సలకే అంటే ఆశ్చర్యమేమీ లేదు. 2019 నుంచి 2023 మార్చి వరకూ ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లాకే రూ.101.63 కోట్లు వ్యయం చేశారంటే ఏ స్థాయిలో గుండెపోట్లు వస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఈ నాలుగేళ్లలో 24 వేల మందికి పైచిలుకు గుండెపోటు బాధితులు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డారు. జిల్లాలో విపరీత ఆహార పోకడల కారణంగా 70 శాతం మంది యువతీ యువకులు వయసుకు మించి బరువుతో ఉండటమే దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు.

**గుండెపోటు నుంచి గట్టెక్కాలంటే..**

- వయసుతో పనిలేకుండా ప్రతిరోజూ 30 నిముషాలకు తగ్గకుండా వ్యాయామం చేయాలి
- ఆహారంలో ఎక్కువగా కూరగాయలు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలి.
- కొవ్వు ఎక్కువగా ఉండే మాంసాహారాన్ని తక్కువగా తీసుకోవాలి.
- ఉప్పు, చక్కెర వంటివి తక్కువ మోతాదులో తీసుకోవాలి.
- రక్తపోటు నియంత్రణలో ఉందా? లేదా? అన్నది తరచూ చెక్‌చేసుకుని మందులు వాడాలి.
- అధిక బరువు లేకుండా సమతూకంలో ఉండేలా జాగ్రత్త పడాలి.
- 35 ఏళ్లు దాటిన వారు ఆరుమాసాలకోసారి రక్త పరీక్షలు చేయించి డాక్టర్‌ను సంప్రదించాలి.

| నాలుగేళ్లలో ఆరోగ్యశ్రీ కింద ఖర్చు ఇలా.. | |
| --- | --- |
| కేటగిరీ | వ్యయం (రూ.కోట్లలో) |
| గుండె చికిత్సలు | 101.63 |
| క్యాన్సర్ | 72.31 |
| ఆర్థో-పాలీ ట్రామా | 87.65 |
| నార్మల్ డెలివరీ | 13.85 |
| సిజేరియన్ డెలివరీ | 24.03 |

### వ్యాయామం లేకనే...



చాలా మంది వ్యాయామం మరిచిపోయారు. తినే ఆహారానికి వ్యాయామానికి పొంతన లేదు. అత్యధికంగా కార్బోహైడ్రేట్లున్న ఆహారం తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం గుండెపోటుకు ప్రధాన కారణం. కొన్నిసార్లు వారసత్వంగా కూడా గుండెపోట్లు వస్తున్నాయి. జీవనశైలిలో మార్పులు రాకపోతే ప్రమాదమే.

– డా.వంశీకృష్ణ, హృద్రోగ నిపుణులు